చిట్టిబాబుపై చర్యలు తీసుకోవాలి

వేములవాడ ఏసీపీకి ఫిర్యాదు చేస్తున్న రజక సంఘం నాయకులు

వేములవాడ రూరల్, జనవరి 11: రజక సామాజిక వర్గాల మనోభావాలు దెబ్బతినేలా చులకనగా మాట్లాడిన సినీ రజయిత త్రిపురనేని చిట్టిబాబు పై కేసు నమోదు చేయాలని రజక సంఘం నాయకులు శనివారం వేములవాడ ఏసీపీకి ఫిర్యాదు చేశారు. రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి సతీశ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సగర్వంగా జీవిస్తున్న రజకులను కించపరిచేలా డిబెట్‌లో మాట్లాడిన చిట్టిబాబును వెంటనే అరెస్టు చేయాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రజక జాతికి చిట్టిబాబు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాష్ట్రస్థాయిలో నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఇక్కడ రజక సంఘం నాయకులు అంజయ్య, నర్సయ్య, నరేష్, నర్సయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

18 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నీ

మాట్లాడుతున్న కబడ్డీ అసోసియేషన్ సభ్యులు

వేములవాడ, జనవరి11: వేములవాడ పట్టణంలోని కాలేజీ గ్రౌండ్‌లో 18 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు రాములు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పోటీల్లో అత్యధిక గ్రామాల క్రీడాకారులు పాల్గొనాలని, ఇక్కడ ప్రతిభచూపిన వారు ఈ నెలాఖరులో ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అలాగే ఆంధ్రప్రీమియం లీగ్ ప్రో కబడ్డీ సెలక్షన్స్‌కు పంపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగ పర్శరాములు, ఎండపెల్లి అనిల్ పాల్గొన్నారు.

విశ్వ హిందీ దివస్‌లో రాణిప్రసాద్

సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ కందేపి రాణిప్రసాద్

సిరిసిల్ల టౌన్, జనవరి 11: గుజరాత్‌లోని సూరత్ పట్టణంలో విశ్వ హిందీ దివస్‌లో భాగంగా నిర్వహించిన హిందీ భాషా కవి సమ్మేళనంలో సిరిసిల్లకు చెందిన బాలసాహితీవేత్త డాక్టర్ కందేపి రాణిప్రసాద్ పాల్గొన్నారు. హిందీ భాషలో రాసిన పలు కవితలు, రచనలను ఆమె వినిపించారు. జాతీయ స్థాయిలో జరిగిన కార్యక్రమంలో తనకు పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

పకడ్బందీగా తలనీలాల టెండర్లు

రాజన్న ఆలయంలోని కళ్యాణకట్ట

- ఆలయానికి ఆదాయమే లక్ష్యంగా యంత్రాంగం కసరత్తు
- మూడు రాష్ట్రాల్లో ప్రకటనలు
- ఈ నెల 21న ఆలయంలో నిర్వహణ

వేములవాడ, జనవరి 11: భక్తుల కొంగు బంగారం వేములవాడ రాజన్న ఆలయంలో తలనీలాల సేకరణ టెండర్లకు రంగం సిద్ధమవుతున్నది. 2025-27 రెండు ఆర్థిక సంవత్సరాలకు గాను ఆలయానికి భారీ ఆదాయమే లక్ష్యంగా పకడ్బందీగా నిర్వహించేందుకు యంత్రాంగం ప్రణాళికలు వేస్తున్నది. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రకటనలు జారీ చేయగా, ఈ నెల 21న బహిరంగ వేలం, సీల్డ్ టెండర్, ఆన్‌లైన్ విధానంలో టెండర్లను స్వీకరిస్తామని పేర్కొంటున్నది.

ఆదాయంలో తలనీలాలదే సింహభాగం

రాజన్నకు తలనీలాలు సమర్పిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత వేములవాడ రాజన్న ఆలయంలోనే ఎక్కువగా సమర్పిస్తుంటారు. ఆయా విభాగాల నుంచి రాజన్న ఆలయానికి వచ్చే ఆదాయంలో సింహభాగం తలనీలాల సేకరణ టెండర్ల ద్వారానే వస్తుంటుంది. 2018-20లో రూ.13కోట్ల ఆదాయం రాగా, 2020-22 సంవత్సరంలో రూ.9 కోట్ల ఒక లక్ష వచ్చింది. గడిచిన 2023-25 రెండు ఆర్థిక సంవత్సరాలకుగాను టెండర్‌ను రూ.19కోట్ల 8వేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టర్ దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే అంతర్జాతీయంగా మార్కెట్ లేదంటూ కొంతకాలంగా బకాయిలు పడుతూ వచ్చాడు. ఈ క్రమంలో వచ్చే రెండేండ్లకుగాను స్వామివారికి అధిక ఆదాయాన్ని తీసుకురావడమే లక్ష్యంగా టెండర్‌ను పకడ్బందీగా మూడు నెలల ముందుగానే నిర్వహించేందుకు యంత్రాంగం రంగం సిద్ధం చేస్తున్నది. విస్తృత ప్రచారం చేస్తున్నది. ఈ క్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో టెండర్ ప్రకటనను జారీ చేశారు. ఈ నెల 21న ఆలయంలో నిర్వహించే కార్యక్రమంలో మూడు రకాలుగా టెండర్లను నిర్వహిస్తామని, బహిరంగ వేలంతో పాటు సీల్డ్ టెండర్, ఆన్‌లైన్ టెండర్లను స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ఆదాయమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం..

ఆలయానికి అధిక ఆదాయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. కీలకమైన తలనీలాలను పోగు చేసుకునే హక్కు కోసం టెండర్ ప్రక్రియను మూడు నెలల ముందే ప్రారంభించాం. మూడు రాష్ట్రాల్లో తెలుగు, ఆంగ్లంలో ప్రకటనలు వేయించాం. కాంట్రాక్టర్ల ఫోన్ నంబర్లను సేకరించి నేరుగా సమాచారం అందించే ప్రయత్నం చేస్తున్నాం.

- వినోద్ రెడ్డి, రాజన్న ఆలయ ఈవో

యువత మత్తుకు బానిసకావద్దు

- ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లాలో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 26.4 కేజీల గంజాయి దహనం

తెలంగాణ చౌక్, జనవరి 11: యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న 26.4 కేజీల గంజాయిని శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఈదులగట్టపల్లిలో వెంకటరమణ ఇన్సినేటర్స్ బయో మెడికల్ వేస్టు ట్రీట్మెంట్ ఫెసిలిటీకి తీసుకెళ్లి శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు సమర్థవంతంగా అరికడుతున్నారని పేర్కొన్నారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలను రవాణా చేసేవారిపై పీడీ యాక్టులు నమోదు చేస్తామని తెలిపారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్, ఆర్ఐ రమేశ్ సిబ్బంది ఉన్నారు.

ఈదులగట్టపల్లిలో గంజాయిని తగులబెడుతున్న పోలీస్ అధికారులు, చిత్రంలో ఎస్పీ అఖిల్ మహాజన్

బహుమతులతో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు

కృష్ణవేణిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రుద్రంగి, జనవరి 12: రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినులు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయినులు, విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఇక్కడ కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నర్సాగౌడ్‌కు తెలుగు వెలుగు సాహితీ పురస్కారం

అవార్డు అందుకుంటున్న మల్లుగారి నర్సాగౌడ్

గంభీరావుపేట, జనవరి 11: మండల కేంద్రానికి చెందిన మా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మల్లుగారి నర్సాగౌడ్ శనివారం తెలుగు వెలుగు సాహితి వేదిక వారి నంది పురస్కారాన్ని స్వీకరించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని కొన్నేండ్లుగా నర్సాగౌడ్ చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో అవార్డుకు ఆయన్ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నర్సాగౌడ్‌కు హైదరాబాద్‌లోని త్యాగరాయ కళా నిలయంలో వేదిక నిర్వాహకులు పురస్కారాన్ని అందించి సన్మానించారు.

ప్రజా పాలన అంటే దాడులు చేయడమేనా..?

మాట్లాడుతున్న ఎల్లయ్య

చందుర్తి, జనవరి 11: ప్రజా పాలన అంటే ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడమేనా..? అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ప్రశ్నించారు. శనివారం చందుర్తిలో ఆయన మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపైన కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో ప్రతిపక్షాలతో పాటు ప్రశ్నించే గొంతుకలపై భౌతిక దాడులు చేసే నూతన సంస్కృతికి బీజం వేసిందని మండిపడ్డారు. ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, పార్టీ కార్యాలయాలపైన దాడులు చేస్తున్న కాంగ్రెస్‌కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగ మారిందని, ప్రజాస్వామ్యంలో దాడులకు తావులేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలని హితవు పలికారు. బీఆర్ఎస్ ఆఫీసుపై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ డప్పుల అశోక్, నాయకులు బైరగోని రమేశ్, సంటి బాబురావు, దుమ్మ ఆనంద్ ఉన్నారు.

ఓబన్న పోరాటం అనుసరణీయం

ఎల్లారెడ్డిపేట, జనవరి 11: స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న పోరాటం భావితరాలకు అనుసరణీయమని వడ్డెర సంఘం నాయకులు కొనియాడారు. శనివారం మండల కేంద్రంలో ఓబన్న జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం నాయకులు గండికోట రవి, శివరాత్రి లక్ష్మణ్, శివరాత్రి శ్రీనివాస్, గోగుల రమేశ్, శివరాత్రి శేఖర్, ఓర్సు రాజేందర్, బత్తుల అశోక్, బోదాసు అరవింద్, అల్లెపు కృష్ణ ఉన్నారు.

కోనరావుపేట, జనవరి 11: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నిర్వహించారు. ఇక్కడ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గోగుల రమేశ్, ప్రధాన కార్యదర్శి గండికోట రవి, మండల అధ్యక్షుడు దండుగుల అంజి, జిల్లా కోశాధికారి సూర ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు దండుగుల నవీన్, ఎల్లారెడ్డిపేట మండలాధ్యక్షుడు శివరాత్రి లక్ష్మణ్ పాల్గొన్నారు.

గంభీరావుపేట, జనవరి 11: మండల కేంద్రంలోని ఒడ్డె ఓబన్న జయంతిని ఒడ్డెర సంఘ నేతలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. యనసేవలను కొనియాడారు. ఇక్కడ బాబు, మండల అధ్యక్షుడు పిట్ల బాబు, నేతలు కొమురయ్య, బోదాసు రాజయ్య, పల్లపు రాములు, పర్శరాములు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఎన్నికల హామీలను అమలుచేయాలి

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు

సిరిసిల్ల టౌన్, జనవరి 11: కాంగ్రెస్ ఎన్నికల టైంలో ఉద్యోగ, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జీ రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశ వర్కర్లకు రూ.18వేలు వేతనం ఇస్తామని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి రెగ్యులరైజ్ చేస్తామని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12వేలు భృతి ఇస్తామని, మున్సిపల్ కార్మికులకు రూ.21వేలు వేతనం చెల్లిస్తామని.. ఇలా అనేక హామీలిచ్చి గద్దెనెక్కి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ కార్మికులు నేటి నుంచి సమ్మె చేయబోతున్నారని తెలిపారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో హామీలు అమలయ్యేలా బడ్జెట్ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, కార్మికులను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసిన వ్యక్తి అరెస్ట్

తెలంగాణ చౌక్, జనవరి 11: పోలీస్ అధికారులు తనకు పరిచయమని, స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానని నిందితుడి వద్ద డబ్బులు వసూలు చేసిన ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం ఆటో నగర్‌కు చెందిన అనంతుల శ్రీనివాస్ పీడీఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచిన కారణంగా అతనిపై గత డిసెంబర్ 13న పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ క్రమంలో విద్యానగర్‌కు చెందిన తాడూరి సురేష్.. శ్రీనివాస్ దగ్గరికి వెళ్లి తనకు పోలీస్ అధికారులు పరిచయమని, స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానని నమ్మించి రూ.20వేలు వసూలు చేశాడు. తర్వాత మరో రూ.20వేలు డిమాండ్ చేయగా శ్రీనివాస్ ఇవ్వలేదు. ఆ కొద్దిరోజులకు పోలీసులు శ్రీనివాస్‌ను రిమాండ్ చేసి జైలుకు పంపించగా, ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. ఈ క్రమంలో తాడూరి సురేశ్ డబ్బుల వసూలు గురించి శ్రీనివాస్ ఠాణాలో ఫిర్యాదు చేయగా, శనివారం సురేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కృష్ణ తెలిపారు

రోడ్డు నిబంధనలు పాటించాలి

ఇల్లంతకుంట, జనవరి 11: వాహనదారులు రోడ్డు భద్రత నియమ, నిబంధనలు పాటించాలని రోడ్డు రవాణా శాఖ తనిఖీ అధికారి వంశీధర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రోడ్డు రవాణా శాఖ జిల్లా అధికారి లక్ష్మన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై ప్రజలు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణ సమయాల్లో వాహనదారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, రవాణా శాఖ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు. స్కూల్ బస్సులు నడిపించే డ్రైవర్లు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మోటర్ వాహన సహాయక అధికారి రజనీ దేవి, పృథ్వీరాజ్ వర్మ ఉన్నారు.

భూ కబ్జా కేసులో ఇద్దరి రిమాండ్

తెలంగాణ చౌక్, జనవరి 11: ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల తహసీల్దార్ పరిధిలో ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు విచారణ జరిపి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ గ్రామానికి చెందిన సలేంద్రి బాలరాజు, గంగుల బాలయ్యలపై కేసు నమోదు చేసి రెండు వేర్వేరు కేసుల్లో అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరికి సహకరించిన ఇతర వ్యక్తులు, ఉద్యోగులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

తెలంగాణ చౌక్, జనవరి 11: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని టీఎస్ పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో టీచర్స్ ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నీని ప్రారంభించి, మాట్లాడారు. ఉపాధ్యాయుల పని ఒత్తిడిని దూరం చేసేందుకు సెలవు రోజుల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, పీఆర్టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శర్మన్, అధ్యక్షులు స్టాలిన్, జయకృష్ణ, భాస్కర్‌రెడ్డి, జక్కని నవీన్, రవీందర్, తిరుపతి, మల్లికార్జున్, రవి, దూస సంతోష్, క్రీడాకారులు ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

సిరిసిల్ల రూరల్, జనవరి 11: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డి పల్లె శివారులో ముస్తాబాద్ మండలం బందనకల్‌కు చెందిన వారణాసి నరేష్ ఇంటింటికీ తిరుగుతూ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేశాడు. శనివారం ఆటోలో 8 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడని సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. డ్రైవర్‌ను విచారించగా, బియ్యాన్ని సిద్దిపేట జిల్లా దుబ్బాకకు చెందిన విభూతి రాజేష్‌కు విక్రయిస్తున్నట్లు చెప్పాడని ఎస్ఐ తెలిపారు.

'చింతోజు'కు డాక్టరేట్

డాక్టరేట్‌తో చింతోజు భాస్కర్

సిరిసిల్ల టౌన్, జనవరి 11: సిరిసిల్లకు చెందిన సామాజిక సేవా కార్యకర్త చింతోజు భాస్కర్‌కు డాక్టరేట్ వరించింది. కొన్నేళ్లుగా భాస్కర్ చేస్తున్న వివిధ సేవ కార్యక్రమాలను గుర్తించిన తమిళనాడుకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఈ పురస్కారానికి ఎంపిక చేయగా, చెన్నయ్‌లోని రాజా అన్నమలై మండ్రం వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన డాక్టరేట్‌ను అందుకున్నారు. భాస్కర్ మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, తదితర సేవా కార్యక్రమాల్లో భాగస్వామి అయ్యారు. డాక్టరేట్ అందుకున్న భాస్కర్‌ను డాక్టర్ చింతోజు ఆకాంక్ష, ఈశ్కుమార్, డాక్టర్ అక్షయ్, ఐఎంఏ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ అభినయ్ అభినందించారు.

రామన్నపేట మహిళకు

స్వప్నదేవికి డాక్టరేట్ అందిస్తున్న యూనివర్సిటీ చైర్మన్

బోయినపల్లి, జనవరి 11 : రామన్నపేట గ్రామానికి చెందిన స్వప్నదేవికి అరుదైన గౌరవం దక్కింది. సింగపూర్‌లో ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి, అక్కడ నేర్చుకున్న కాస్మోటాలజీ విద్యను ఎస్ఐబీఎస్ అనే సంస్థ ద్వారా తన ప్రాంతంలోని గ్రామీణ మహిళలకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెమినార్స్ నిర్వహిస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ అమెరికన్ యూనివర్సిటీ (జీపీహెచ్‌యూ డెలెవర్ యూఎస్ఎ) ఆమె సేవలను గుర్తిం చి డాక్టరేట్‌కు ఎంపిక చేసింది. చెన్నైలోని అన్నమలై మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

పల్లె ప్రకృతి వనంలో చెట్లు ధ్వంసం

కోనరావుపేటలో పల్లె ప్రకృతి వనంలో నరికివేసిన చెట్లు

కోనరావుపేట, జనవరి 11: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గతంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతుండగా, శనివారం నరికివేశారు. అధికారులు చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉపాధ్యాయురాలి ఔదార్యం

కోల్‌సిటీ, జనవరి 11 : గోదావరిఖని తిలక్‌నగర్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శాంతి లత ఔదార్యం చాటుకుంది. శనివారం శాంతి లత-కిరణ్‌కుమార్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని అనారోగ్యంతో బాధపడుతున్న దొనుగు రవీందర్-సృజన దంపతుల కుమారుడు హర్షవర్ధన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం రూ.2500 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురభి శ్రీధర్, వేముల రమేశ్, దేవి లక్ష్మీనర్సయ్య, ముల్కల ప్రసాద్ తదితరులున్నారు.

జిల్లా అధ్యక్షుడిగా చొక్కాల

చొక్కాల రాము

సిరిసిల్ల టౌన్, జనవరి 11: రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చొక్కాల రాము ఎన్నికయ్యాడు. జిల్లా కేంద్రంలోని శనివారం జరిగిన ఎన్నికల్లో 91 ఓట్లతో విజయం సాధించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.